# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం 30 | మార్చి, 2026 | పేజీలు : 06


## కిట్స్‌లో టెక్నికల్ ఈవెంట్ ఐడియాథాన్ విజయవంతం



4



# బిజెపి పాలిత ప్రాంతాల్లో మహిళలకు రక్షణ కరువు

### జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ

**ప్రజాపక్షం/నర్సంపేట :** బిజెపి పాలిత ప్రాంతాల్లో మహిళలకు రక్షణ కరువు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ అన్నారు. నర్సంపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో కర్నాటి పారత్వమ్మ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బిజెపి పార్టీకీ చెందిన 44 మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు అత్యాచార లైంగిక వేధింపుల కేసుల్లో ఉన్నారని, మహిళలు అంటే గౌరవం లేని పార్టీ బిజెపి పార్టీ అన్ని అన్నారు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఒకవైపు మహిళలకు గౌరవం ఇవ్వాలని మాట్లాడుతుంటే దేశంలో

తరువాయి 2లో..



# అత్యంత మహిమాన్విత క్షేత్రం... ఏడుపాయల వనదుర్గా భవానీ ఆలయం

### ఏడుపాయల వన దుర్గ భవానీమాతను దర్శించుకున్న మెదక్ జిల్లా కలెక్టర్ దంపతులు

### ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన ఆలయ ఇఒ అర్చకులు

**ప్రజాపక్షం/పాపన్నపేట** : మంజీరా నదీ తీరాన వెలసిన అత్యంత మహిమాన్విత క్షేత్రం ఏడుపాయల వనదుర్గా భవానీ ఆలయం అని.భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం వన దుర్గ భవాని మాత అని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. ఏడుపాయల దుర్గామా తను మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఈవో వీరేశం, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారి పేర ప్రత్యేక పూజ నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో మెదక్ జిల్లాలో ఏడుపాయల దుర్గా భవానీ దేవత యొక్క అత్యంత గౌరవనీయమైన మందిరంగా పేర్కొన్నారు. కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా విరాజిల్లుతూ ఈ ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారని అన్నారు. మామూలు రోజుల్లో ఒక మాదిరిగా ఉండే భక్తుల రద్దీ ఆదివారాలలో అధిక సంఖ్యలో భక్తులు తాకిడికనుగుణంగా సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. అదే విధంగా భక్తులకు సౌకర్యాలు ఆలయ పరిసర ప్రాంతాలు పరిశుభ్రతంగా ఉంచడంలో నిర్వాహకుల సేవలను కలెక్టర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈవో వీరేశం, సిబ్బంది , అర్చకులు పాల్గొన్నారు.




### రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలో విజేతగా వైష్ణవి

**ప్రజాపక్షం/పాపన్నపేట :** రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థనిర్వహించిన రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీల్లో పాపన్నపేట ఉన్నత పాఠశాలకు చెందిన కర్రెల్ల వైష్ణవి విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా ఆదివారం హన్మకొండలో జరిగిన వేడుకలో ప్రముఖ కవి, సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్, రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ అధ్యక్షులు చక్రవర్తుల శ్రీనివాస్ నగదు, మెమెంటో ప్రశంసా పత్రం అందజేశారు. రాష్ట్ర స్థాయిలో విజేతగా నిలవడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, తెలుగు ఉపాధ్యాయులు అంజాగౌడ్, నాగరాజు, నర్సింలు అభినందించారు.

### టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



వివరాలు లోపలి పేజీల్లో...

# పటిష్టంగా జన గణన

### హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

### ఫీల్డ్ ట్రైనర్లకు మూడు రోజుల అవగాహన



వివరాలు మెయిన్‌లో...

### అగ్నివీర్ ఆర్మీలో నియామకాలకు దరఖాస్తులు

2



# మాజీ మంత్రి పరామర్శ

ప్రజాపక్షం/నర్సింహులపేట : మండలం లోని జయపురం గ్రామంలో బాధిత కుటుంబాన్ని మాజీ మంత్రి డీఎస్ రెడ్యానాయక్ ఆదివారం పరామర్శించారు. గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ ఇటీవల నెలకుర్తి పాపిరెడ్డి మృతి చెందడం జరగడంతో విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనో ధైర్యం కల్పించారు.అనంతరం వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నెలకుర్తి సత్తిరెడ్డి, నెలకుర్తి రవీందర్ రెడ్డి, నెలకుర్తి నర్సింహా రెడ్డి, పరిపాటి వెంకట్ రెడ్డి, కసిరెడ్డి లింగా రెడ్డి, జంపాల బిక్షం, రావుల శ్రీను పాల్గొన్నారు.

# నేటి కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం

పసర ఎస్ఐ తాజుద్దీన్

ప్రజాపక్షం/గోవిందరావుపేట: పసర గ్రామంలోని ఎస్ఎస్ గార్డెన్‌లో సోమ వారం నాడు నైపుణ్యం గల స్పెషలిస్ట్ నేత్ర వైద్యులచే ఉచితంగా కంటి పరీక్షలు మందులు కళ్లద్దాలు ఇవ్వబడతాయని పసర పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎస్ కె తాజుద్దీన్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ తాజుద్దీన్ మాట్లాడుతూ ప్రధానంగా రహదారి ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని డ్రైవర్లకు నిరంతరం సెల్ఫోన్లను చూస్తూ కంటి చూపు తగ్గిన వారికి ఈ క్యాంపు అనుహ్యాంగా ఉపయోగపడుతుందని అన్నారు. ప్రమాదాల నివారణ కొరకు జిల్లా ఎస్పి సుధీర్ కేక డిఎస్పి కిషోర్ సీఐ దయాకర్‌ల ఆదేశానుసారం దాతల ప్రోత్సాహంతో ఈ క్యాంపు ను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మండల ప్రజలందరూ తాము కల్పిస్తున్న ఈ ఐ క్యాంపు అవకాశాన్ని చేసుకోవాలని సూచించారు.

# ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడిగా గుర్రం

ప్రజాపక్షం/గణపురం : గణపురం మండల కేంద్రంలో గణపురం మేజర్ గ్రామపంచాయతీ స్నేహ ట్రాక్టర్స్ ఓనర్స్ యూనియన్ అధ్యక్షుడిగా గుర్రం తిరుపతి గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా పొట్లూరి సురేష్, ఉపాధ్యక్షులుగా మేకల భానుచందర్ గా నియమితులయ్యారు. ఈ కమిటీ గౌరవ సభ్యులుగా కొమ్మెరి శ్రీనివాస్ రెడ్డి, దుగ్యాల దేవేందర్ రావు, మోటపోతుల చందర్, ల్యాదల్ల సుధాకర్, కసిరెడ్డి వెంకన్న, పచ్చిమట్ల స్వామి,గంగారపు విఠల్‌లు ఎన్నికయ్యారు. ఈ అసోసియేషన్ సమావేశంలో మాజీ అధ్యక్షులు ల్యాదల్ల సమ్మయ్య గౌడ్, ఉపాధ్యక్షులు గుర్రం సురేష్ గౌడ్, సభ్యులు చింత నిప్పుల మధు, పుప్పాల సదయ్య, రాజయ్య, పల్లె పరమేష్, జున్నోతుల రవీందర్ రెడ్డి, తాళ్లపల్లి ప్రశాంత్, గొర్రె రవి, వరాల సతీష్, మార్క భాస్కర్, వడ్ల కొండ దుర్గాసులు, పొడేటి మధు, కట్కూరి చింటూ, గంగారపు సుమన్, తాళ్లపల్లి అశోక్, ఎల్లబోయిన కార్తీక్, దామ నాగరాజు, కాలియా వేణు, సిరి బాబు యాదయ్య, చెన్నయ్య లు నూతన యూనియన్ అధ్యక్షుడిగా గుర్రం తిరుపతి గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# బిజెపి పాలిత ప్రాంతాల్లో మహిళలకు రక్షణ కరువు

(మొదటిపేజీ తరువాయి)

మహిళలకు రక్షణ కరువవుతుందన్నారు, మహిళలపైన జరుగుతున్న అరాచకాల మీద మాత్రం పెదవి విప్పని మహిళా మంత్రులు బేటి బచావో, బేటి పడావో, కార్యక్రమం ప్రారంభించినప్పుడు 100 కోట్ల పైన ప్రకటనలకు ఖర్చు చేశారని అన్నారు. దేశంలో ఆడబిడ్డలకు అన్యాయం జరిగినప్పుడు, ఆడబిడ్డలపై దాడులు జరుగుతుంటే చూస్తూ నోరు విప్పని బిజెపి ప్రభుత్వానికి రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెప్పాలని పేర్కొన్నారు.

ఈ కార్య క్రమంలో వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ ఆర్గనైజర్ సెక్రెటరీ కోతి మమత, నర్సంపేట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ధోని కీర్తన, బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వెండి సక్కుబాయి, చెన్నారావుపేట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బండి పద్మ, దుగ్గొండి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బుర్రి సునీత, సంగెం మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బిక్కిరెడ్డి సంధ్య, నర్సంపేట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురా లు సురం సాంబలక్ష్మి, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కర్ర మాలతి, నర్సంపేట పట్టణ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దేవినేని జ్యోతి, గద్ద జ్యోతి, కల్పన, నల్ల శాంత, ఎండి హసీనా పాల్గొన్నారు.

# కురుమ సంఘం, బీరన్న ఆలయ కమిటీల ఎన్నిక



ప్రజాపక్షం/శాయంపేట : కురుమ కులస్తులందరూ కలిసి పెద్దకోడెపాక పెద్ద కురుమ అమ్మ తిరుపతి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ సవ్వాసి శ్రీనివాస్, దయ్యాల భరత్ కుమార్ ఆధ్వర్యంలో పెద్దకోడెపాక గ్రామ కురుమ సంఘం, బీరన్న ఆలయ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇందులో భాగంగా కురుమ సంఘం అధ్యక్షుడిగా అమ్మ రవి, ఉపాధ్యక్షులు సవ్వాసి రమేష్, జనరల్ సెక్రెటరీగా బుట్టి చంద్రమోహన్, సం యుక్త కార్యదర్శిగా యారా రాజ్ కుమార్, కోశాధికారిగా నంద సుమన్, బీరన్న ఆలయ కమిటీ ప్రెసిడెంట్‌గా సవ్వాసి బీరయ్య, వైస్ ప్రెసిడెంట్‌గా అమ్మ సురేష్, సభ్యులుగా కోరే భాస్కర్, బుట్టి బీరయ్య, ముఖ్య సలహాదారుడుగా డాక్టర్ సవ్వాసి శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుల ఐక్యత కొరకు ప్రతి ఒక్కరూ తన వంతు బాధ్యతగా కృషి చేస్తూ కులాన్ని ఐకమత్యంతో ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించడం జరిగినది. అనాదిగా వస్తున్న ఆచారాల ప్రకారం పెద్ద కురుమ వారిదే బొట్టు, కంకణం, కురుమ సంఘం,బీరన్న ఆలయ కమిటీలు అనేవి కుల అభివృద్ధి కార్యక్రమాలను చూసుకోవాలని నిర్ణయించుకోవడం జరిగింది. వచ్చేనెల అనగా ఏప్రిల్ 5వ తేదీన మన గ్రామానికి బీరన్న పండుగ చేయుట కొరకై బీరన్న పూజారులను ఆహ్వానించడం జరిగింది. కావున ప్రతి ఒక్కరూ పాల్గొని పెద్ద పండుగ కుల అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లాలని ఈ సమావేశంలో తీర్మానించారు. అమ్మ రాజయ్య, అమ్మ భద్రయ్య, బుట్టి కుమార్ స్వామి, బుట్టి రాజయ్య, అమ్మ రవి, అమ్మ మల్లయ్య, అమ్మ శ్రీనివాస్, బుట్టి రవీందర్, బుట్టి సుధాకర్, బుట్టి కొమురయ్య, అమ్మ సాంబయ్య, సవాసి సురేష్, డాక్టర్ అమ్మ వేణు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలి

మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మండల అధ్యక్షుడు తాటి నాగరాజు



ప్రజాపక్షం/మంగపేట : ములుగు జిల్లా మంగపేట మండలంలోని ఆదివారం మన్యసీమ భవనంలో మంగపేట మండల అధ్యక్షుడు తాటి నాగరాజు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయగా మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ గిరిజన చట్టాలు అమలు కాకుండా అడ్డుపడి ఆదివాసి గిరిజనులను మోసం చేసి భూములు పట్టాలు చేసుకున్న దొంగ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఖబర్దార్ మంగపేట మండలం షెడ్యూల్ ఏరియా ఏజెన్సీ ప్రాంతం గిరిజన ప్రాంతం దశాబ్దాలుగా గిరిజనులను మోసం చేయడం గిరిజన గిరిజనేతరులు అన్నదమ్ముల ఎలాగా అవుతారు. 23 రెవెన్యూ గ్రామాలలో గిరిజనులు లేరు అంటూ 1973 నుండి గిరిజనులపై హైకోర్టులో సుప్రీంకోర్టులో కేసు నమోదు చేయడం గిరిజనులకు చెందవలసిన భూములు నీవు పట్టా చేసుకోవడం అన్నదమ్ములగా ఎలా అవుతారు. ఉపాధ్యాయుడు అయి ఉండి భారత రాజ్యాంగం ప్రభుత్వ గిరిజన చట్టాలు అమలు చేయాలని పని చేస్తున్నావు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు నీకు ఇక్కడ రైతు హక్కు లేకున్నా భూములు పట్టా ఎలాగా చేసుకున్నావు మీ కాంగ్రెస్ పార్టీ తప్పులు గొప్ప వీరయ్య భయట పెట్టినందున నా పై తప్పుగా మాట్లాడతావా కానీ ఏయే రోజున నిజం వాస్తవము నిరూపించలేదు గొప్ప వీరయ్య అనే వ్యక్తి తప్పు చేయలేదు తప్పు చేయడు కూడా నాకు ఆలోచన లేదు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈసం యాదయ్య, ఆక తిరుమలరావు, తోలేం సుధాకర్, గొప్ప చంద్రకాంత్, పున్నెం రాములు, అన్నె బోయిన సమ్మయ్య చాద హరిబాబు, దళిత సంఘం నాయకులు పరిక శ్రీనివాస్, గుగ్గిళ్ళ సురేష్ ఈసంపెల్లి సురేందర్, ఇరుప అరుణ, తొలేం సౌమ్య, పులుసు సావిత్రి, కుమారి,లావణ్య, సంధ్య, జ్యోతి, రజిని, కొమరం రవి, జబ్బ నరేష్, భీమల నాగభూషణం పాల్గొన్నారు.

# అగ్నివీర్ ఆర్మీలో నియామకాలకు దరఖాస్తులు

అర్హత ఉన్న యువత సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

ప్రజాపక్షం/భూపాలపల్లి : దేశ రక్షణ కోసం ఇండియన్ ఆర్మీలో భారత సైన్యంలో అగ్నివీర్ నియామకాల కోసం 2027 అర్హత కలిగిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఒక ప్రకటనలో తెలిపారు. భారత సైన్యంలో అగ్నివీర్ నియామకాల రిక్రూట్మెంట్ 2027 సంవత్సరానికి సంబంధించిన నోటిఫికేషన్ విడుదలైందని, ఆసక్తి కలిగిన యువత ఇండియన్ ఆర్మీ అధికారిక వెబ్‌సైట్ జాయిన్ ఇండియన్ ఆర్మీ పోర్టల్ (www.joinindianarmy.nic.in) ద్వారా ఫిబ్రవరి 2026 నుండి 01 ఏప్రిల్ 2026 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు అని జిల్లా ఎస్పీ తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే ముందు అధికారిక నోటిఫికేషన్‌ను పూర్తిగా చదవాలని, అవసరమైన పత్రాలు సిద్ధం చేసుకో వాలని సూచించారు. అలాగే, ఎంపిక ప్రక్రియలో రాత పరీక్ష, శారీరక సామర్థ్య పరీక్షలు, వైద్య పరీక్షలు వంటి దశలు ఉంటాయని తెలిపారు. అర్హత కలిగిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, దేశసేవలో భాగస్వాములు కావాలని సూచించారు. యువత శారీరక దారుఢ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, నిత్య వ్యాయామం, పరుగు, ఆరోగ్యకరమైన ఆహారం అలవాటు చేసుకోవాలని సూచించారు.

# ఎన్‌టిఆర్ విగ్రహం ఆవిష్కరణ



ప్రజాపక్షం/మంగపేట : మండలంలో గంపోనిగూడెం చౌరస్తా వద్దా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణ అంగరంగ వైభవంగా జరిగింది. పేదల పెన్నిధి తెలుగు ప్రజలకు రాజకీయ ఓనమాలు నేర్పిన మహనీయుడు పేద ప్రజలు కడుపు నిండా భోజనం చెయ్యాలని రెండు రూపాయలకు కేజీ బియ్యాన్ని అందించిన యుగపురుషుడు తాలూకాలు తీసివేసి మండలాలు పెట్టి గడ్డి గుడిసెలు తొలగించి ఎర్ర పెంకు ఇల్లు ఇచ్చిన మహనేత ఎన్టిఆర్ ఆ మహ నీయున్ని విగ్రహ రూపంలో స్మరించుకుంటూ చూసుకోవాలని కమ్మ సేవ సంఘం ఎన్టిఆర్ అభిమాన సంఘం తెలుగుదేశం పార్టీ హయాంలో రాజకీయ ఓనమాలు నేర్చుకున్న రాజకీయ నాయకులు మండలంలో గంపోనిగూడెం వద్దా ఎన్టిఆర్ స్మారక గార్డెన్ లో ఎన్‌టిఆర్ విగ్రహం ఏర్పాటు చేసి మార్చి 29 ఆదివారం తెలుగుదేశం ఆవిర్భావ రోజున ఎన్టిఆర్ విగ్రహం అంగరంగ వైభవంగా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ టిడిపి సిపిఎం ఎస్సి, ఎస్టీ దళిత ఆదివాసీ సంఘాలు ఎన్టిఆర్ అభిమాన సంఘం యువజన సంఘాలు పలు రాజకీయ నాయకులు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాపక్షం/మంగపేట : మంగపేట ఏటూరు నాగారం తాడ్వాయి గోవిందరావు పేటలలో ఘనం గా తెలుగు దేశం పార్టీ 44వ సంవత్సరం ఆవిర్భావ దినోత్సవం నిర్వహించినట్లు తెలుగు దేశం పార్టీ ములుగు జిల్లా నాయకులు దారావత్ దేవా నాయక్ తెలిపారు. రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ లు విఫలమైనందున ములుగు జిల్లా ప్రజలు ఇప్పుడు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారు. తెలుగు దేశం పార్టీ క్రమ శిక్షణ పార్టీ ప్రజలు మరల తెలుగు దేశం పార్టీ వైపు ఎదురుచూస్తున్నారు. ప్రజల ఆలోచనలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ములుగు జిల్లాల్లో తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు శ్రమించి పార్టీ నిర్మాణం చేసి రాబోయే ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందాలని అప్పుడే అవినీతి లేని ఆదర్శవంతమైన పాలన అందిస్తామని, పేదలకు బడుగు బలహీనవర్గాలకు సముచిత న్యాయ జరుగుతుందని ములుగు జిల్లా తెలుగదేశం పార్టీ నాయకులు దేవా నాయక్ తెలిపారు. పేదల పెన్నిధి పేదల కోసం పోరాటం చేసిన వారని నిరుపేదలను గెలిపిస్తే పోరాట పంథాను మార్చి ఇప్పుడు లాండ్ సాండ్ మణి మాఫియా గా మారి దోచుకోవడం లో వెనుకాడడం లేదని, దేవా నాయక్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో శ్రీనివాస్ రెడ్డి, ఎల్వి జి నాయుడు కారుపోతుల ఏకాంబరం జాగర్లమూడి నాగేశ్వరావు, దాసుల సత్యనారాయణ, హరి ప్రసాద్, కృష్ణారావు, రమేష్, అన్వర్ పాల్గొన్నారు.



## నేడు గ్రామసభ

**ప్రజాపక్షం/కొడకండ్ల :** మండల కేంద్రంలో సాధారణ గ్రామ సభను సోమవారం ఉదయం 10 గంటలకు జీపీ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ సభలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని గ్రామాభివృద్ధి కోసం సలహాలు, సూచనలు ఇస్తూ గ్రామ పంచాయితి పాలక మండలికి సహకరించాలని కోరారు.

## ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు



**ప్రజాపక్షం/కొడకండ్ల:** గ్రామంలో ఒక ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు చేయిస్తున్నట్లు కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. ఆదివారం స్పెషల్ డ్రైవ్ ద్వారా గ్రామంలోని ఎస్సీ కాలనీలో విద్యుత్తు సరఫరా పునరుద్ధరణ పనులు చేయించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీధి దీపాలు, పారిశుధ్య పనులు, తాగు నీటి సరఫరా కోసం నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. ఆమె వెంట వార్డు సభ్యులు అందె అరుణ్, కరెంట్ సిబ్బంది, తదితరులున్నారు.

## బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/కొడకండ్ల:** శివరాత్రి వెంకటేష్ చికిత్స అనంతరం ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయి నర్సంపేటలో విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ సభ్యులు నర్సంపేటకు వెళ్లి ఆయనను స్వయంగా పరామర్శించి మిత్రుల సహకారంతో సేకరించిన రూ.21600 విరాళాలను వెంకటేష్ కుటుంబ సభ్యులకు అందజేశారు. కుటుంబ సభ్యులకు సొసైటీ సభ్యులు మనోధైర్యం కల్పించడం జరిగింది. అనంతరం కుటుంబ సభ్యులు బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు గుర్రం రమేష్, అశోక్, ప్రధాన కార్యదర్శి సంధ్యారాణి, ఈసీ మెంబర్ వేణు, భాగ్యలక్ష్మి, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** టీడీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం మండల కేంద్రంలో టీడీపీ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరణ చేసి వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు వెంకన్న, పార్టీ నాయ ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కుంటల ధ్వంసంలో ఉపాధి కోల్పోయిన మత్స్యకార్మికులు



**ప్రజాపక్షం/పాలకుర్తి:** గ్రామంలోని కుంటల ధ్వ ంసంలో మత్స్యకార్మికులు ఉపాధి కోల్పోతున్నారని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు, నాయకులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని మైదాకు కుంట, శంకదేవి కుంట, కోనమ్మ కుంట, ఎర్రమల్లయ్య కుంటలను స్థానిక సొసైటీ సభ్యులు పరామర్శించారు.ఈ సందర్భంగా పలువురు సంఘం నాయకులు మాట్లాడుతూ మత్స్యకారులు చేపలు పెంపకానికి కుంటలు ఉపయోగపడుతాయని వాటిని కొంత మంది ఆక్రమించుకుంటున్నారని వారన్నారు. కుంట కట్టలను ధ్వంసం చేసినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్, మత్స్య కార్మిక సంఘం నాయకులు రమేష్ రాజా, యాకయ్య, సంపత్, శ్రీనివాస్, నిరంజన్, మధు, అశోక్, సోంమల్లు, నర్సయ్య, హరికృష్ణ, రాములు, ప్రశాంత్, యాకస్వామి, శ్రీనివాస్, దస్తగిరి, సమ్మయ్య, బుచ్చిరాములు, వీరయ్య, వెంకన్న, మధు, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కౌశిక్‌రెడ్డిని సభ నుండి సస్పెండ్ చేయాలి



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** స్టేషన్‌ఘనపూర్ ఎ మ్మె ల్యే కడియం శ్రీహరిపై అనుచిత వ్యా ఖ్యలు చేసిన పాడి కౌశిక్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని మ ండల కాంగ్రెస్ పార్టి అధ్యక్షుడు నూకల ఐల య్య , కాంగ్రెస్ పార్టి నాయకులు డిమాండ్ చే శారు. ఈ సందర్భ ంగా గాంధీ సెం టర్లో కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మలు దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అసెంబ్లీలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతుండగా బారాస పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అసభ్యకరంగా అవమానకరంగా అనుచితంగా వ్యవహరించి గన్‌తో కాల్చిపడేస్తానంటూ చేయితో సైగలు చేస్తూ బెదిరించడం హేయమైన చర్యగా దీన్ని ఖండిస్తున్నామన్నారు. వెంటనే కౌశిక్‌రెడ్డి కడియం శ్రీహరికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కుల్ల మోహన్‌రావు, సమ్మయ్య, సోమయ్య, సంతోష్, లక్‌పతి, నాయకులు కరుణాకర్‌రావు, మనోజ్‌రెడ్డి, బాబు, నాయకులు, పెద్ద వెంకటస్వామి, ప్రభాకర్, అశోక్ పాల్గొన్నారు.

## ‘ప్రజలే నా దేవుళ్లు’ అన్న మహనీయుడు ఎన్‌టిఆర్



**ప్రజాపక్షం/రఘునాథపల్లి :** సమాజమే దేవాలయం... ప్రజలే నా దేవుళ్లు అన్న నినాదంతో టీడీపీ పార్టీని స్థాపించి తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావు అని టీడీపీ మండల పార్టి అధ్యక్షుడు బొక్క రామచంద్రయ్య (చంద్రబాబు) అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో టీడీపీ 44వ ఆవిర్భావ వేడుకలలో భాగంగా టీడీపీ మండల పార్టి అధ్యక్షుడు బొక్క రామచంద్రయ్య (చంద్రబాబు) విచ్చేసి టీడీపీ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకుడు మల్లేష్, జహంగీర్, నర్సయ్య, మండల ప్రధాన కార్యదర్శి నర్సింగరావు, నాయకులు యాదగిరి, శివశంకర్, ఉమేష్, రవి, సికిందర్, మధుసూధన్, శ్రీనివాస్, మల్లారెడ్డి, వెంకటరమణ, రవీందర్, మధు, అభిమానులు పాల్గొన్నారు.

## నేతకాని సమాజ అభ్యున్నతికి సేవా ఫౌండేషన్

**ప్రజాపక్షం/కాటారం:** నేతకాని సమాజ అభివృద్ధి , విద్య, వైద్యం పేద కుటుంబాల సంక్షేమం లక్ష్యంగా నేతకాని ఫౌండేషన్ కృషి చేస్తుందని నేతకాని మండల అధ్యక్షుడు కుమ్మరి అశోక్, ప్రధాన కార్యదర్శి గంట దేవదాస్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవస్థానం ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నేతకాని సేవా ఫౌండేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు ఏర్పాటు చేసి ప్రజా సన్మాన కార్యక్రమప్రతినిధులు, ఉద్యోగుల ద్వారా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన పేద నేతకాని కుటుంబాలకు విద్య వైద్య రంగాల్లో ఆర్థిక సహాయం అందించేందుకు ఫౌండేషన్ కట్టుబడి ఉందని అన్నారు. భవిశ్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తరించి సమాజానిక అండగా నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి దురం సాగర్ల బాబు, ఉపాధ్యక్షుడు గాలి సడవలి, గోగుల రాజేష్,కార్యదర్శులు బీరెల్లి రాజయ్య, డోంగిరి రవి, సలహాదారులు గంట సమ్మయ్య, కొండగొర్ల రాంనారాయణ, ప్రచార కార్యదర్శులు కొండ రామ్, బీరెల్లి మహేష్ పాల్గొన్నారు.



## నేటి యువతకు ఆదర్శం వామన్ రావు

**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** నేటి యువతకు ఆదర్శం సీనియర్ కాంగ్రేస్ నాయకుడు, కాళేశ్వరం దేవస్థాన, వ్యవసాయ సహకార సంఘం మాజీ చైర్మెన్ వామన్ రావు అని అన్నారు. జిల్లా గ్రందాలయ చైర్మెన్ కోట రాజబాబు, సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్, గ్రామ ప్రముఖులు అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో సట్ల సత్యారాయణ, బెంబిరి దేవరావు, అన్కారి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ సంఖ్యలో పాల్గొన్న ప్రజలు ప్రముఖులు వామన్‌రావు దంపతులను శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాళేశ్వరం దేవస్థాన ,వ్యవసాయ సహాకార పరపతి సంఘం మాజీ చైర్మెన్ వామన్ రావు, సమాజ సేవకుడు వివాద రహితుడు, చిరకాలంలో రాజకియాలలో ఉంటూ పార్టీ పర బేధం లేకుండా పేరు తెచ్చుకున్నారని అన్నారు. సర్గీయ శ్రీపాదరావు, మంత్రి శ్రీధర్ బాబు వద్ద ప్రజా సమస్యలు నిత్యం ప్రస్తావించే వారిలో వామన్ రావు ముందుంటారని అన్నారు. వయసును ఏమాత్రం లెక్క చేయకుండా ఉదయం ఐదు గంటల నుండి కార్యకర్తలను పార్టీ అభివృద్ధికి పాటు పడే మంచి గుణం ఉన్న వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ దేవస్థానం చైర్మెన్ గుడాల శ్రీనివాస్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఠాకూర్ విక్రం సింగ్, టస్సర్ చేనేత సంఘం అధ్యక్షుడు గొర్రె బాపు, రిటైర్డ్ ఎంఈఓ రాజయ్య,ఉప సర్పంచ్ శ్రీజ, ఏఎంసి డైరెక్టర్ ఇర్షాద్, ఎల్కేశ్వరం మాజీ సర్పంచ్ వెకటేశ్లు, విద్యావేత్తలు ఎంఎం శశి, చీర్ల శ్రీనివాస్ రెడ్డి,పూర్వ యువజన నాయకులు ఎండి బాబొద్దీన్, గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని ఏఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు ఎ.రాములు, చంద్రగిరి శంకర్ లు డిమాండ్ చేశారు. ఆశ వర్కర్ల, సమస్యల సాధన ఛలో ధర్నా చౌక్ (హైద్రాబాద్) కార్యక్రమం కోసం వెళ్తున్న వారిని అరెస్టు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ బలగాలతో అక్రమంగా ఆశ వర్కర్లను నిర్బంధించి అరెస్టులు చేయడానికి ఖండిస్తున్నామని తెలిపారు. ప్రజారోగ్యం కోసం సైనికుల్లా పనిచేసే ఆశ వర్కర్లను ప్రభుత్వం వెట్టి చాకిరీ చేయిస్తూ, బానిసలుగా చూస్తూ, సమాన పనికి సమాన వేతనాలు చెల్లించక పోవడం, ఉపాధి పని భద్రత కల్పించకపోవడం సరికాదని అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన వేతనాలే ఇప్పటికి అరకొరగా ఇవ్వడం వల్ల ఆశ వర్కర్ల కుటుంబలు ఆర్థికభారం తో దుర్భార జీవితం జీవిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆశవర్కర్ల పెండింగులో ఉన్న పాత బాకాయిలను వెంటనే చెల్లించాలని, కొత్తవేతనాలు పెంచుతూ జీఓ జారీ చేయాలనీ రాష్ట్ర కమిటీ నుండి డిమాండ్ చేశారు. ఆశ వర్కర్ల పోరాటలకు మా ఏఐఎఫ్‌టియు రాష్ట్ర కమిటీ నుండి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని అన్నారు. అరెస్టు చేసిన ఆశ వర్కర్లను వెంటనే విడుదల చేయాలని కోరారు.

## సమాజానికి దిక్సూచిగా చట్టం

**ప్రజాపక్షం/తాడ్వాయి :** తెలంగాణ ఉద్యోగుల జవాబుదారీతనం పర్యవేక్షణ బిల్లు 2026 దేశానికే మార్గదర్శమని తాడ్వాయి మండల మహిళా అధ్యక్షురాలు గొంది సరిత అన్నారు. రాష్ట్రంలోని వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ బిల్లు ఒక చారిత్రాత్మక సంస్కరణ అని ఆమె పేర్కొన్నారు. ఆధునిక సమాజంలో కుటుంబ విలువలు క్షీణిస్తున్న ఈ నేపథ్యంలో తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ఉద్యోగుల జీతంలో భాగాన్ని వారికి నేరుగా అందించే విధానం సమాజానికి ఒక దిక్సూచిగా నిలుస్తుందని తెలిపారు. ఈ చట్టం ద్వారా ప్రభుత్వం కేవలం పరిపాలన పరిమితుల్లోనే కాకుండా ప్రతి వ్యక్తిలో నైతిక బాధ్యతను మేల్కొల్పే ప్రయత్నం చేసిందని అన్నారు. వృద్ధాప్యంలో ఒంటరితనం, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న పెద్దలకు ఇది ఒక భరోసా చట్టమని కొనియాడారు. కుటుంబ వ్యవస్థను బలోపేతం చేస్తూ, మానవీయ విలువలను కాపాడే ఈ నిర్ణయం యావత్ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రజాహిత నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డికి, మంత్రి మండలికి మహిళా మండలి తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు ఆమె తెలిపారు. మహిళా మండలి ఈ చట్టానికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని ప్రజాహిత సంక్షేమ కార్యక్రమాలు తీసుకురావాలని గొంది సరిత ఆకాంక్షించారు.

## టిడిపి ఆవిర్భావ వేడుకలు




**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర సీనియర్ నాయకులు అల్లాదుర్గం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘనంగా వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, ప్రజలకు పండ్లు పంపిణి చేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం నాయకులు గుర్రాల రవీందర్ రెడ్డి, సత్తయ్య, అబ్బాస్, భాస్కర్, కొమురయ్య,అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మహేందర్‌ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు బిఆర్ఎస్ పార్టీ మండలకన్వీనర్‌గా పీచర గ్రామానికి చెందిన కొయ్యడ మహేందర్‌ను స్టేషన్‌ఘన్‌పూర్ మాజీఎంఎల్ఎ రాజయ్య శనివారం నియమించారు ఈ సందర్భంగా మహేందర్ శనివారం మాజీ ఎంఎల్ఎ డా.టి.రాజయ్యను హనుమకొండలో మర్యాదపూర్వకంగా కలువగా మహేందర్‌కు డా.టి. రాజయ్య శాలువాతో సత్కరించగా మహేందర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీని అభివృద్ధి దిశగా ముందకు తీసుకెల్లుతానని నన్ను మండల కన్వీనర్‌గా ఎన్నుకున్నందుకు ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీజడ్‌పిటిసి కీర్తి వెంకటేశ్వర్లు. మండలంచార్జ్ ఇట్టబోయిన భూపతి రాజ్, నాయకులు మరిజె నర్సింహారావు, విజేందర్‌రెడ్డి, మారబోయిన రాజు, కొయ్యడ శ్రీనివాస్, ఇట్టబోయిన సంపత్, అరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ మండల దీక్ష ప్రారంభం



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ పద్మాక్షి దేవాలయం రోడ్డులో గల శ్రీ హనుమద్గిరి ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం నందు హనుమాన్ మండల దీక్ష శ్రీశ్రీశ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీచే మాలాధారణ చేయించడం జరిగింది. ఆదివారం 150 మంది మాలధారణ చేసుకున్నారు. మండలం రోజులు అనగా 40 రోజులు ప్రతి రోజు మధ్యాహ్నం స్వాములకు ఉచిత బిక్ష ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. హనుమాన్ స్వాములు రోజూ మధ్యాహ్నం భిక్ష ఏర్పాటుకు రావాలంటే ఉదయము 7 గంటలకు హారతి ఇవ్వడం జరుగుతుందని, ఆ సమయంలో భిక్షా టోకెన్ ఇవ్వబడుతుందని, మధ్యాహ్నం 12:30 కు బిక్షకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్నదాన కమిటీ అధ్యక్షులు గందెకృష్ణ, కార్యదర్శి కనుకుంట్ల రవి కుమార్, మాదాసు మొగిలయ్య, నరేందర్, గంద్రతి సుధాకర్, వంశీ గుండు, శంకర్, ఇతర దీక్ష భక్తులు పాల్గొన్నారు.

## కిట్స్‌లో టెక్నికల్ ఈవెంట్ ఐడియాథాన్ విజయవంతం



**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** కాకతీయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ వరంగల్ (కిట్స్‌డబ్ల్యు), స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ (సాక్)లోని టెక్నికల్ క్లబ్ (టిసి), ఆధ్వర్యంలో ఇన్‌స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్, (సెంటర్ ఫర్ ఐ2ఆర్‌ఈ) సహకారంతో బిటెక్ విద్యార్థుల కోసం స్టార్టప్‌లను జనింప చేసే స్టూడెంట్ టెక్నికల్ ఈవెంట్ ఐడియాథాన్‌ని విజయవంతంగా నిర్వహించింది అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు. ఐడియాథాన్ అనేది సమాజంలో ఉన్న సమస్యలను పరిష్కరించే తమ ఆలోచనలను లేదా నమూనాలను విద్యార్థులు ప్రదర్శించే ఒక కార్యక్రమం. ఆవిష్కరణలో సృజనాత్మక ఆలోచన కీలక పాత్ర పోషిస్తుందని ఆయన నొక్కి చెప్పారు. ప్రయోగాలు చేసి, ఆవిష్కరణ కోసం మీ ఆలోచనలను రూపొందించుకోవాలని సూచించారు. తమ సంస్థ ముఖ్య రంగాలైన ఆవిష్కరణ, ఇంక్యుబేషన్, క్రియేషన్, ప్రతి ఒక్కరూ నైపుణ్యాభివృద్ధిపై దృష్టి పెడుతుందని, సరైన కార్యాచరణ ప్రణాళిక మరియు క్రమబద్ధమైన అమలుతో కలిసి, ఒక విజయవంతమైన ఇంజనీర్‌ను తయారు చేస్తాయి అని సగర్వంగా తెలిపి ముగించారు. ఈ సందర్భంగా విద్యార్థి వ్యవహారాల డీన్, ప్రొఫెసర్ కె.శ్రీధర్ ఆవిష్కరణల కోసం సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. ఇది మన విద్యార్థులను సాంకేతికంగా ఉన్నతంగా తీర్చిదిద్దుతుందన్నారు. ఈ కార్యక్రమానికి 105 మంది విద్యార్థుల రిజిస్ట్రేషన్లు అందగా, వారిలో 44 మందిని ఐడియా ప్రజెంటేషన్ కోసం ఎంపిక చేయడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ కె.శ్రీధర్, సెంటర్ ఫర్ ఐ2ఆర్‌ఈ అధిపతి, ప్రొఫెసర్ కె. రాజనరేందర్ రెడ్డి, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డా.బి.విజయ్ కుమార్ (టెక్నికల్ క్లబ్ ఫ్యాకల్టీ ఇన్‌చార్జ్), డీన్‌లందరూ, హెచ్‌ఓడీలందరూ, జ్యూరీ సభ్యులు డాక్టర్ దేవరాజ్, డాక్టర్ ప్రణయ్ కుమార్, డాక్టర్ రమేష్, అసోసియేట్ ప్రొఫెసర్, పిఆర్‌ఓ, డాక్టర్ డి.ప్రభాకరా చారి, విద్యార్థి ప్రతినిధులు నందిని అజ్మీరా, సాయి చరణ్ ముక్క, జె. విశ్వనాథ్ రెడ్డి, ఎం. నిఖిల్ తో పాటు 105 మంది విద్యార్థులు పాల్గొన్నారు

## ఏప్రిల్ 6న దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన



అశోక్ కాలనీ అధ్యక్షులు చింతం శ్రీనివాస్ రావు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** అశోక్ కాలనీలో హనుమకొండ 57వ డివిజన్ అశోక కాలనీలో అశోక దేవాలయ కమిటీ సర్వసభ్య సమావేశం ఆదివారం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో నూతన దేవాలయం నిర్మాణ నమూనా, భూమి పూజ తేదీలను ప్రకటించడం, ఆమోదించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు చింతం శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఏప్రిల్ ఆరో తేదీ ఉదయం భూమి పూజ, మహాయాగం జరుగుతుందని, ఇట్టి కార్యక్రమానికి అశోక్ కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి ఆశీస్సులతో ఆయన సూచనలతో దేవాలయని పూర్తిగా రాయితో నిర్మించుకోవాలని ఆయన అన్నారు. తరువాత కాలనీవాసుల ముందు ఆలయ నమూనా పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఎల్ఈడి స్క్రీన్‌తో ఆలయ నమూనా, ఆలయనికి సంబంధించిన రాజాగోపురం,గజ స్థంభం ఆలయ పరిసరాలు క్లుప్తంగా వివరించడం జరిగింది. స్వామీజీ సలహాలు సూచన మేరకు, ఏప్రిల్ ఆరో తేదీ ఉదయం భూమి పూజ జరుగుతుందని ఆయన అన్నారు. ఆరోజు జరగబోయే పూజాకు సంబంధించిన విషయాలు కూడా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అశోక్ కాలనీ అభివృద్ధి కమిటీ, దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, కాలనీవాసులు మహిళ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నిరక్షరాస్యులు అక్షరాస్యులుగా ఎదగాలి

ఎంఇఒ చంద్రమౌళి



**ప్రజాపక్షం/వేలేరు :** చదువురాని వయోజనులకు అక్షరాస్యత, నైపుణ్యాలను అందించడం కోసం జాతీ య విద్యా విధానం (ఎన్ఇపి) 2020 ప్రకారం కే ంద్రప్రభుత్వం ప్రవేషపెట్టిన పథకంలో భాగంగా డిజిటల్, ఆర్థిక, జీవన నైపుణ్యాలను నేర్పించడమే దీని ముఖ్యఉద్దేశ్యమని దీనికి ''నవ భారత్ సాక్షరత కార్యక్రమంలో బాగంగా మండల సమాఖ్య ఎపిఎం అనిత ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామసర్పంచ్ బిల్ల యాదగిరి,మండల విద్యాశాఖ అధికారి మొగిళిచెర్ల చంద్రమౌళి హాజరై మాట్లాడారు. ఉల్లాస్ అమ్మకు అక్షరమాల కార్యక్రమం సందర్భంగా మండలంలో 1190 మంది నిరక్షరాస్యులైన వయోజనులకు వాలంటరీ టీచర్ల ద్వారా అక్షరాభ్యాసం చేయించి మండలంలోని పలుపాఠశాలలో 13 అక్షరాస్యతా కేంద్రాలను ఏర్పాటు చేసి ఆదివారం పరీక్ష నిర్వహన కార్యక్రమం చేపట్టగా మొదటి రోజు 650 మంది పరీక్షలకు హాజరు కావడం సంతోషించదగ్గ విషయంగా భావిస్తున్నామని నిక్షరాస్యులైన ప్రతిఒక్కరూ అక్షరాస్యులుగా ఎదిగి అత్యున్నత స్థితిలో ఉండాలని మీయొక్క చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలో చదివితే ప్రభుత్వ పథకాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బిల్ల యాదగిరి, మండల విద్యాశాఖ అధికారి చంద్రమౌళి, ఎపిఎం అనిత, సిసిలు, విఒఎలు, వయోజనులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు అండగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్



**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండల కేంద్రానికి చెందిన గాయాల సోమశేఖర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆదివారం కుటుంబ సభ్యులను అమ్మ చారిటబుల్ ట్రస్ట్ బాధ్యులు పరామర్శించి బియ్యం, నిత్యావసర వస్తువులు అందజేశారు. చిన్న వయసులో తండ్రిని కోల్పోయిన పిల్లలకు ట్రస్ట్ నుండి పూర్తి సహకారం ఉంటుందని ట్రస్ట్ బాధ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, కార్యదర్శి హరీష్, ట్రస్ట్ కోశాదికారి ఒర్రె కుమారస్వామి, ట్రస్ట్ ప్రతినిధులు యాకూబ్ రెడ్డి, నిరంజన్ రెడ్డి,సంతోషిమాత జ్యువెల్లర్స్ అధినేత చారగొండ్ల స్పందన శ్రీనివాస్, మృతుని కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షల భయాన్ని, ఒత్తిడిని అధిగమించడానికి సప్త సూత్రాలు




**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** హంటర్ రోడ్‌లో ఉన్న ప్రభుత్వ వెనుకబడిన తరగతుల కళాశాల బాలికల వసతి గృహము వర్ధన్నపేటలో నిర్వహించిన ఒక కార్యక్రమములో పరీక్షల భయాన్ని, ఒత్తిడిని అధిగమించడానికి సప్త సూత్రాలు ఎంతో మేలు చేస్తాయని ముఖ్య అతిథిగా హాజరైన నిట్ ప్రొఫెసర్ మార్క శంకర్ నారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ సరైన ప్రణాళిక మరియు సమయ నిర్వహణ, బట్టీ పట్టడం కాకుండా విషయాన్ని అర్థం చేసుకోవడం, ఒక విషయాన్ని అనేక మార్లు అభ్యాసము చేయడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం, విషయాన్ని చదువుతున్నప్పుడు మొబైల్ కు దూరంగా ఉండడం, సానుకూల ఆలోచన శక్తివంతమైన పాత్ర పోషిస్తుందని , ఇలాంటి అంశాలు పరీక్షలంటే భయాన్ని, ఒత్తిడిని పటాపంచలు చేస్తాయని అత్యుత్తమ మార్కులతో గ్రేడులతో విద్యార్థులు ఉత్తీర్ణులవుతారని వారన్నారు.ఈ కార్యక్రములో వసతి గృహ సంక్షేమ అధికారిని సోమర్తి ఇందిర, విద్యార్థినులు శిరీష, రక్షిత, స్వేత, రమ్య, మిస్వ తదితరులు ఈ కారక్రమం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ప్రసంగించారు.

## కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**ప్రజాపక్షం/వేలేరు :** అసెంబ్లీలో స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ ను ఆదివారం వేలేరు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గ్రామ సర్పంచ్ బిల్ల యాదగిరి ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ కడియం శ్రీహరి తమ తండ్రి లాంటి వారని ఆయన రాజకీయం అనుభవం అంతా కౌశిక్ రెడ్డి వయసు లేదని అన్నారు. ఆయన మార్గదర్శకత్వంలోనే తాము రాజకీయంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.అలాగే గత పదేళ్ల బి ఆర్ ఎస్ పాలనపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆకాలంలో జరిగిన కార్యకలాపాలపై సమగ్ర విచారణ జరపాలని, ప్రజల సొమ్మును లూటీ చేసింది ఎవరో తెలంగాణ ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు.వారి పాలనలో దౌర్జన్యాలు దోపిడీలే తప్ప అభివృద్ధి లేదని ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో బడుగు, బలహీన వర్గాలకు అనుసంధానంగా ప్రజాపాలన కొనసాగుతోంది" అంటూ స్పష్టం చేశారు. కార్యక్రమంలో సర్పంచులు బిల్ల యాదగిరి, మనోజ్ కుమార్, రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి సంపత్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ గ్రామాల ఉప సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## పలు కేసులు నమోదు

**ప్రజాపక్షం/వేలేరు :** మండలంలోని పలుగ్రామాలలో పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ చేయుక్రమంలో బండతండ గ్రామశివారులో శనివారం రాత్రి నారాయణగిరి గ్రామానికి చెందిన బొంత రఘు,ఎర్రబెల్లి గ్రామానికి చెందిన కాళేరు నేతాజి ఇరువురు నేతాజి వ్యవసాయ షెడ్‌లో ప్రభుత్వం సరఫరా చేస్తున్న రేషన్ బియ్యాన్ని నిలువ ఉంచగా ఇద్దరు పంచుల సమక్షంలో పరిశీలన చేసి కేసు నమోదు చేశారు. అలాగే పీచర గ్రామంలో రామంచ భిక్షపతి తండ్రి చంద్రయ్య తనకిరాణా షాపులో ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తుండగా అదేగ్రామనికి చెందిన ఇద్దరు పంచుల సమక్షంలో పరిశీలన చేసి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ ఎ.సురేష్ తెలిపారు. కార్యక్రమంలో పోలీసులు సుందర్‌రాజు, భాస్కర్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** వర్ధన్నపేట మండలంలోని కట్రియాల గ్రామానికి చెందిన మేక కళ్యాణి(30) అమె కుమారుడు శ్రేయాన్ష్ (3) ఎస్ ఆర్ఎస్పీ కాలువలో దూకి బలన్మరణానికి పాల్పడటం అత్యంత బాదకరమని కాంగ్రెస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు అదివారం కాంగ్రెస్ మండల అధ్యక్షడు ఎద్దు సత్యం, మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్ మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కళ్యాణి మృతికి కారణమైన భర్త హరీష్‌తో పాటు ఆమే అత్తమామలపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకొని కేసు నమోదు చేయాలి

**ప్రజాపక్షం/లింగాలఘణపురం :** పాడి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యేపై చర్యలు తీసుకొని కేసు నమోదు చేయాలని. నెల్లుట్ల గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆదివారం, కౌశిక్ రెడ్డిపై, కేసు నమోదు చేయాలని, రామకృష్ణ, పార్టీ నాయకులు, ఫిర్యాదును ఎస్ఐ శ్రావణ్ కుమార్ అందజేశారు. అనంతరం మాట్లాడుతూ దళిత సామాజిక వర్గానికి చెందిన, నీతి నిజాయితీకి మారుపేరు, స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, అంచిత వ్యాఖ్యలు చేసి, దళిత వర్గానికి అవమానపరిచిన, ఆత్మగౌరవాన్ని దెబ్బతినే విధంగా వ్యవహరిస్తున్న ఆయనను చట్టపరమైన కేసులు చేయాలని వార్ కోరారు. అసెంబ్లీ సమావేశాలలో, సభను అగౌరవపరుస్తూ, వేలుతో చూపిస్తూ కాల్చిపడేస్తానని సైగలు చేస్తూ వివరిస్తున్న తీరు, మంచిది కాదని, సభా గౌరవాన్ని మర్చిపోయి దురుసుగా మాట్లాడడం మంచిది కాదని వారు పేర్కొన్నారు. దళిత సమాజాన్ని అగౌరవపరిస్తే ఊరుకోమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, బత్తిని అశోక్ కుమార్ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు, నర్సింగ రమేష్, పిఎసిఎస్ డైరెక్టర్ కుర్రం బాలరాజు గౌడ్, కొత్తకొండ గంగాధర్, మాటూరి రాజు గౌడ్, ఎనగందుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత హెల్త్ క్యాంప్ ప్రారంభించిన సర్పంచ్

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని కొన్నె గ్రామంలో ఉచిత హెల్త్ క్యాంప్‌ను సర్పంచ్ కోడూరు స్వర్ణలత శివకుమార్ గౌడ్ ప్రారంభించడం జరిగింది. గ్రామంపై ఉన్న అభిమానంతో చెరుకూరి శ్రీధర్‌రెడ్డి ఈ క్యాంప్‌కు అన్ని విధాల సహాయ సహకారాలు అందించడం జరిగింది. డా. కేవీ రాజశేఖర్ రావు, డా. హిమబిందు గైనకాలజిస్ట్‌తో కలిసి గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. వారు ప్రజలకు వైద్య పరీక్షలు చేసి వారికి తగు సలహాలు సూచనలు చేసి ఉచిత మందులు పంపిణి చేయడం జరిగింది. ప్రతి నెలా నాలుగో ఆదివారం రోజు కొన్నె గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని, తెలిపారు. ఈ క్యాంప్‌లో మాజీ మల్ల సిద్ది రాములు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం 44వ ఆవిర్భావ దినోత్సవం




**ప్రజాపక్షం/నెక్కొండ :** తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవ వే డుకలను నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ మండలంలోని పనికరలో అఖిల భారత నందమూరి అభిమాన సం ఘాల ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వే సి ఘనంగా నివాళులు అర్పించారు. అఖిల భారత నందమూరి అభిమాన సంఘాల రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేసు లక్ష్మ ణ్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలను అభివృద్ధి చేయడం కోసం పుట్టిన తెలుగుదేశం. ఆనాడు పేదవాడి ఆకలి తీర్చడానికి అన్న ఎన్‌టి రామారావు తీసుకున్న నిర్ణయమే తెలుగుదేశం పార్టీ అని రెండు రూపాయలకే కిలో బియ్యం, 50 రూపాయలకే హార్స్ పవర్, పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు చేసి మండలాలు ఏర్పాటు చేయడం, కూడు గుడ్డ నినాదంతో, మహిళలకు ఆస్తిలో హక్కును క ల్పిస్తూ బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ చైతన్యం తీసుకువచ్చిన మహోన్నతమైన వ్యక్తి అన్న నందమూరి తారక రామారావు అని ఆయన రాజకీయ పార్టీలో రాజకీయ ఓనమాలతో నేడు రెండు తెలుగు రాష్ట్రాల్లో వివిధ పార్టీలలో ఉన్నత పదవులు అనుభవిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నంచర్ల లక్ష్మ ణ్ చారి, కాశబోయిన మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విశిష్ట సేవా జ్యోతి పురస్కారం, కలారత్న అవార్డు

రాయిపెల్లి యాకయ్య



**ప్రజాపక్షం/తొర్రూరు :** విద్యా సామాజిక రంగంలో విశిష్టమైన సేవలందిస్తూ విలువలతో కూడిన విద్యను బోధిస్తున్న మండలంలోని హరిపిరాల గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాయిపెల్లి యాక య్య సేవలను గుర్తించిన రామ క్రిష్ణ సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ విశిష్ట సేవా జ్యోతి, తెలుగు ప్రాంతీయ అకాడమీ వారు కళారత్న అవార్డును అంది ంచారు. హైదరాబాద్‌లోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు వి శ్వవిద్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక అభినందన సన్మానోత్సవ సమావేశాన్ని నిర్వహించారు. కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ రాజ్‌కుమార్, ప్రముఖ సంఘ సేవకురాలు దుర్గ భవాని, పర్యావరణ వేత్త కోటిరెడ్డి, రామకృష్ణ, సురేశ్‌కుమార్, కృష్ణమూర్తిల చేతుల మీదుగా రాయిపెల్లి యాకయ్యకు అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్‌లో మరిన్ని విద్యా సామాజిక సేవలను విస్తృతం చేయాలని అన్నారు. అనంతరం యాకయ్య మాట్లాడుతూ పేద పిల్లల విద్యా అభ్యున్నతికి పాఠశాల పురోగతికి పాటుపడుతానని అన్నారు. అవార్డు అందుకున్న యాకయ్యను వెంకన్న, శ్రీధర్‌రెడ్డి, చంద్రశేఖర్, ముత్తిలింగం, పూర్ణచందర్, మధుకర్‌రెడ్డి, రఘు, శ్రీనివాస్, యాక మల్లయ్య, కుమార్, రమేశ్, రవి, రాజు, శ్రీనివాస్, రవీంద్ర కుమార్, సుధాకర్, శ్రీకాంత్‌తో పాటు పలువురు ప్రతినిధులు, మిత్రులు సన్మానించారు.

## ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధోన్మాద దాడిని ఖండించాలి




**ప్రజాపక్షం/నర్సంపేట :** ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధోన్మాద దాడిని ఖండించాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అన్నారు. నర్సంపేటలోని అంబేద్కర్ సెంటర్ నుంచి బస్టాండ్ వరకు ఆదివారం ప్రజలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు గట్టి కృష్ణ, బండి కోటేశ్వర్లు, గంగుల దయాకర్, జక్కుల తిరుపతిలు మాట్లాడుతూ దేశంలో అధికారంలో ఉన్న మతోన్మాద బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న తప్పుడు చట్టాల మూలంగా దేశ సంపద మొత్తం కార్పోరేట్ శక్తుల చేతిలోకి వెళ్లిందన్నారు. దేశ వనరులను, దేశ సంపదను కార్పొరేట్ పెట్టుబడుదారులకు గంప గుత్తగా అప్పగించే దళారీ ప్రభుత్వాలను యువతరం ప్రశ్నించాలన్నారు. ఒకపక్క సామ్రాజ్యవాదం, మరొక పక్క పెట్టుబడిదారీ విధానం వారి మధ్య జరుగుతున్న ఆధిపత్యం మూలంగా మూడో ప్రపంచ యుద్ధానికి పరిస్థితులు దారి తీస్తున్నాయన్నారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను ఖండించాల్సిన భారత ప్రభుత్వం అమెరికాకు తొత్తుగా వ్యవహరిస్తుందన్నారు. రాష్ట్రంలో, దేశంలో చమురు, గ్యాస్ ధరలు విపరీతంగా పెరుగుతూ ప్రజల జీవనం స్తంభించే పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. మరో పక్క రాష్ట్రంలో, దేశంలో నిరుద్యోగం రోజురోజుకు పెరిగిపోతూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక యువత పెడదారిన పడుతుందన్నారు. ప్రభుత్వాలు, పాలకులు ఎన్నికల నాడు అనేక ఉచిత వాగ్దానాలను చేసి అమలు జరపడంలో విఫలం అవుతున్నారన్నారు. దేశంలో నిజమైన స్వేచ్ఛా, స్వాతంత్ర్యం కోసం భగత్‌సింగ్, రాజ్ గురు సుఖ్ దేవ్ ల పోరాట స్ఫూర్తితో విద్యార్థి యువత ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు పూలక్క, గుర్రం అజయ్, ఇట్టబోయిన రవి, కార్తీక్, జక్కుల తిరుపతి, మర్రి మహేష్, సంధ్య, సౌందర్య, శ్యామల అఖిల్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ కార్పొరేషన్‌ను పునరుద్ధరించాలి



**ప్రజాపక్షం/తొర్రూరు :** బ్రాహ్మణ కార్పొరేషన్‌ను పునరుద్ధరించాలని బ్రాహ్మణ ఇంటర్నేషనల్ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు సుదర్శన్ ప్రసాద్ తివారి అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని బోప్పా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్, బ్రాహ్మణ ప్రతినిధులతో కలిసి తివారి మాట్లాడుతూ బ్రాహ్మణుల సంక్షేమానికి గత ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి నిధులు కెటాయించగా కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేషన్‌ను రద్దు చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు దాటినా కార్పొరేషన్ ఏర్పాటు, నిధుల ఊసే ఎత్తడం లేదన్నారు. ఇతర కార్పొరేషన్లను కొనసాగిస్తూ వాటిని నిధులు కెటాయిస్తూ కేవలం బ్రాహ్మణ కార్పొరేషన్‌ను రద్దు పర్చడం ఎంత వరకు సమంజసమన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెయ్యి కోట్లు కెటాయించాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 25 వరకు కార్పొరేషన్‌ను పునరుద్ధరించి నిధులు కెటాయించకపోతే సీఎం నివాసాన్ని ముట్టడి చేస్తామన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో లోక కళ్యాణం కోరుతూ బ్రాహ్మణులు పూజలు చేసి ఆరోగ్య కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు ఓలేటి లక్ష్మణాచార్యులు, నాయకులు వెన్నప్ప కృష్ణమోహన్, తదితరులు పాల్గొన్నారు.

## మన్‌కిబాత్ కార్యక్రమంను వీక్షించిన బిజెపి నాయకులు



**ప్రజాపక్షం/నర్సంపేట :** నర్సంపేట పట్టణంలోని సర్వాపురం 179వ బూత్ లో మన్ కీ బాత్ కన్వీనర్ కాసుల నాగేంద్రబాబు ఆధ్వర్యంలో ఆదివారం దేశ ప్రధాని నరేంద్ర మోదీ ప్రసారం చేసిన 132వ మన్ కీ బాత్ కార్యక్రమంలో, దేశ ప్రజల విజయాలు, సామాజిక మార్పు, నవభారత ఆశలపై తన ఆలోచనలను పంచుకున్నారు. ఈ నెలవారీ రేడియో కార్యక్రమం, యువత, రైతులు, మహిళల స్ఫూర్తిదాయక కథనాలను హైలైట్ చేస్తూ, సమష్టి కృషితో సాధించగల అభివృద్ధిని వివరించారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజల విజయ గాథలు, కష్టపడి పైకొచ్చిన వారి కథలను ప్రధాని పంచుకున్నారు. పౌరుల నుండి సేకరించిన సూచనలు, ప్రశ్నలకు ఆయన ఈ వేదిక ద్వారా సమాధానాలిస్తూ, ప్రజాస్వామ్య బలోపేతంలో వారి పాత్రను అభినందించారు. నవభారత నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం, యువత యొక్క ఆవిష్కరణలు, మహిళల సాధికారతపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించిన వారిలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, జూలూరు మనీష్ గౌడ్, సీనియర్ నాయకులు శీలం సత్యనారాయణ, పోనుగోటి రవీంద్ర చారి, పొదిళ్ల రాంచందర్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్ , సాయి తదితరులు పాల్గొన్నారు

## దేవుని తండాలో బొడ్రాయి మహోత్సవం



**ప్రజాపక్షం/నెక్కొండ :** నెక్కొండ మండలం దేవుని తండాలో గ్రామ దేవత బొడ్రాయి మహోత్సవం కార్యక్రమం ఆదివారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సంపేట మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొని గ్రామాభివృద్ధి, ప్రజల సుఖ సంతోషాల కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం గ్రామ ప్రజలతో ముచ్చటించిన ఆయన, గ్రామాల్లో ఐక్యతతో ముందుకు సాగాలని, సాంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ జడ్‌పిటిసి, పార్టీ సీనియర్ నాయకులు, క్లస్టర్ బాధ్యులు, మండల స్థాయి నాయకులు, సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, గ్రామ పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో

## ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని భర్తరఫ్ చేయాలి

**ప్రజాపక్షం/రఘునాథపల్లి :** తెలంగాణ అసెంబ్లీలో మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతుండగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రవర్తించిన తీరు, మాట్లాడిన భాషను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ తీవ్రంగా ఖండించారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా నిండు సభలో ఒక దళిత ఎమ్మెల్యే అయిన కడియం శ్రీహరిని కించపరిచే విధంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి గన్‌మెన్‌తో కాల్చి పడేస్తానంటూ చేయితో సైగలు చేస్తూ బెదిరించడం హేయమైన చర్యగా పరిగణిస్తున్నామన్నారు. అసెంబ్లీ సాక్షిగా అదే సభలో ఎమ్మెల్యే కడియం శ్రీహరికి కౌశిక్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే స్పీకర్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని వెంటనే భర్తరఫ్ చేయాలన్నారు. కాని పక్షంలో కౌశిక్‌రెడ్డి ఆయన స్వంత నియోజకవర్గంలో యువజన కాంగ్రెస్ నాయకులు తిరగనీయకుండా చేస్తామని ఆయన హెచ్చరించారు.

## వివాహానికి హాజరు



**ప్రజాపక్షం/శివ్వంపేట:** శివ్వంపేట మండలం గోమారం జివైఆర్ గార్డెన్‌లో జరిగిన అక్షయ అర్జున్‌ల వివాహానికి జిల్లా గ్రంథాలయ చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం గోమారం గ్రామానికి చెందిన మహ్మద్ నవాబ్ కుమారుడి వివాహానికి హాజరయ్యారు. ఆమె వెంట కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కొడకంచి సుదర్శన్‌గౌడ్, నాయకులు వెంకట్‌రెడ్డి, ఆంజనేయులు, మాజీ జడ్పీటీసీ లక్ష్మి కాంతం, మాజీ ఎంపీటీసీ మహేష్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌గౌడ్, మన్నె నర్సింలు, చెన్నాపూర్ రవీందర్‌యాదవ్, నాగరాజు, సురేష్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## మహిళా అక్షరాస్యత పరీక్షల నిర్వహణ

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని మైదంబండ గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాల సభ్యులకు అక్షరాస్యత పరీక్షలు అధికారికంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బియ్యాని శివకుమార్ ముఖ్య అతిథిగా హాజరై పరీక్షా సరళిని స్వయంగా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి మహిళా సంఘం సభ్యురాలు అక్షర జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, కనీసం సొంతంగా సంతకం చేసే స్థాయికి ఎదగాలని కోరారు. మహిళలు అక్షరాస్యులైనప్పుడే బ్యాంకు లావాదేవీలు,ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో తమ పనులను స్వయంగా చేసుకోగలరని, తద్వారా ఆర్థికంగా, సామాజికంగా సాధికారత సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, మహిళా సమాఖ్య ప్రతినిధులు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/కౌడిపల్లి :** మండల పరిధిలో పిర్య తండాలో గ్రామ పంచాయతీ పరిధిలో ధర్మ తండా కి చెందిన కెతావత్ సామ్య ఈ నెల 25 బుధవారం రోజు అనారోగ్యంతో బాధ పడుతూ, మరణించడంతో విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ నినావత్ రవళిక రమేష్ ఆదివారం ఆర్థిక సాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి చనిపోయిన కుటుంబాలకు ఎంతోకొంత తోచిన సాయం చేస్తానని, ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, ఉప సర్పంచ్ కేతావత్ చంద్యా, నాయకులు మోత్య, శంకర్, తండావాసులు పాల్గొన్నారు

# ఘనంగా బండ్ల ఊరేగింపు



**ప్రజాపక్షం/కౌడిపల్లి :** మండల కేంద్రంలోని అభయ రామాలయం వద్ద 33వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం మాదిరిగా శనివారం రోజున బండ్ల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. 33 సంవత్సరాలలో జాతర ఉత్సవాలు ప్రారంభమైనప్పటికీ పండుగలాగా 12 ఎడ్ల బండ్లు ఇతర వాహనాల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. భాజా భజంత్రీలతో టపాకాయలు పేలుస్తూ బండ్ల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. గ్రంథాల సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు, జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్, ఉప సర్పంచ్ శ్వేతా మల్లికార్జున్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు వ్యాపారవేత్తలు కౌడ శ్రీనివాస్ గుప్తా, ఉడుత మురళి గుప్తా, ఉడుత రాజు, వెంకటేశం గుప్తా, రాగుల భూమయ్య పటేల్, చంద్రం దుర్గా గౌడ్, ఓబలా సత్యనారాయణ గౌడ్, వార్డు మెంబర్లు లక్ష్మీ శరత్, దేవేందర్, మక్బూల్, బొంతమ్మ, సంగప్ప, మంగల్ పర్తి సందీప్, గౌడిచెర్ల ప్రశాంత్, రాజకీయ ప్రముఖులు గ్రామ యువకులు, పెద్దలు, చిన్నలు మహిళలు వందలాదిగా తరలివచ్చి బండ్ల ఊరేగింపు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అక్షరాస్యత పెంపు కోసం ఉల్లాస్ కార్యక్రమం



**ప్రజాపక్షం/గొల్లపల్లి:** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల పరిధిలోని 27 గ్రామాల్లో స్వశక్తి మహిళలకు ఆదివారం ,ఉల్లాస్ సామర్థ్య అక్షరాస్యత పరీక్షలు నిర్వహించారు.మండలంలోని శ్రీరాములపల్లి, గొల్లపల్లి లోని పరీక్ష కేంద్రాన్ని పిడి.డి ఆర్ డి ఓ రఘువరన్ సందర్శించి పరీక్ష నిర్వహిస్తున్న తీరును పరిశీలించి .సంఘ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకొని తగు సలహాలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయోజన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉల్లాస్ పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు.వయోజన విద్యను ప్రోత్సాహించే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ పరీక్షలకు అభ్యాసకుల నుండి మంచి స్పందన లభించింది అన్నారు . అనంతరం మండల కేంద్రంలో నిర్మిస్తున్న మహిళ గ్రామ ఐక్య సంఘాల భవనాలను పరిశీలించి భవనాలను తొందరగా పూర్తిచేయాలని ఆదేశించారు . గొల్లపల్లి ఏపిఎం అభ్యాసకులు పరీక్ష రాస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. చదవడం,రాయడం, ప్రాథమిక గణితంలో సామర్థ్యాన్ని పరీక్షించే ఈ పరీక్షలు విజయవంతంగా జరిగాయన్నారు.ఈ కార్యక్రమంలో, ఏపిఎం ఐ బి గంగాధర్, ఏ పి ఎం రమాదేవి , సీసీలు గంగాధర్ ,మహేష్ ,శ్రీనివాస్,మల్లేశం ,ఏఎంసి వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి ,గొల్లపల్లి సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి,ఆయా గ్రామాల సర్పంచ్ లు ,ఉప సర్పంచ్ ఉప సర్పంచ్ లు ,వివో ఏ లు ,వివో అధ్యక్షులు,తదితరులు పాల్గొన్నారు.

## గోపూజ సంరక్షణ కార్యక్రమానికి ఆహ్వానం



**ప్రజాపక్షం/రాయికల్:** రాయికల్ మండలంలోని రామాజిపేట్ గ్రామంలో మంగళవారం రోజున హిందూ సమ్మేళనం వారి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక మహోత్సవం, గో పుజా సంరక్షణ కార్యక్రమం గ్రామంలో ఉన్న శ్రీ రామాలయం ఆవరణలో నిర్వహిస్తున్నట్లు హిందూ సమ్మేళనం మరియు హనుమాన్ దీక్షాపరులు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం గ్రామంలోని పుర వీధుల గుండా డీజే తో పాటు బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం భూపతి పూర్, కొత్తపేట, మూటపెల్లి, ఒడ్డెర కాలని గ్రామాల్లో హనుమాన్ దీక్ష స్వాములను ఆయా గ్రామాల ప్రజలను ఆహ్వానించి కార్యక్రమంలో అందరూ పాలు పంచుకోవాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో మొదటగా సామూహిక భజన కార్యక్రమాలు తరువాత హాజరైన భక్తులచే గో పూజ కార్యక్రమం సంరక్షణ తదుపరి శ్రీ హనుమాన్ చాలీసా పారాయణం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళనం సమితి అధ్యక్షుడు అయిలేని రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి జక్కుల గోనె గుర్రు మల్లారెడ్డి, కోశాధికారి దుగ్యాల రమాపతిరావు, ఖండ కార్యవహ వేల్పుల స్వామి యాదవ్, అంబల్ల శివ, హనుమాన్ దీక్ష గురు స్వాములు ఇద్దం తిరుపతి రెడ్డి, పల్లి కొండ రవి కిరణ్ భంటు,అనుమల్ల సత్యనారాయణ, నవీన్, కుందురి రేవంత్, కమలాకర్, గుజ్జుల కిరణ్ రెడ్డి, ప్రవీణ్, నాగరాజు రాజేందర్, గణేష్, శేఖర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/గొల్లపల్లి:** పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్టీఆర్ స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలంగాణ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓరగంటి భార్గవరాం అన్నారు.జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓరగంటి భార్గవరామ్ ఆధ్వర్యంలో, పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1982లో మార్చి 29వ తేదీ నాడు హైదరాబాదు ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో పార్టీని నందమూరి తారక రామారావు పేదవాడికి కూడు , గూడు, గుడ్డ అందాలనే నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగిందని అన్నారు.తెలుగుదేశం పార్టీని స్థాపించి నేటికీ 44 సంవత్సరాలు అవుతున్న పార్టీ ప్రతిష్టమైన కార్యకర్తలతో తెలంగాణలో బలంగా ఉన్న పార్టీ స్థిరంగా ఉన్న కార్యకర్తలు ఒక తెలుగు దేశం పార్టీకే ఉన్నారు. ఈనాడు తెలంగాణలో అధికారంలో లేకపోయినా ప్రతి గ్రామ గ్రామస్థాయిలో తెలుగుదేశం కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఓరగంటి భార్గవ రామ్ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ,పార్టీ మండల అధ్యక్షులు గర్వందుల రవి గౌడ్, రాచర్ల సురేష్, రాగల్ల శంకర్ రజక ,ఊటుకూరి సుధాకర్ రెడ్డి ,కొప్పుల స్వామి, భోజనపు భూపతి, ఈర్ల తిరుపతి , నల్ల మాణిక్యం ,సాన స్వామి, కందుకూరి తిరుపతి పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని బచ్చురాజుపల్లి గ్రామానికి చెందిన నక్క మల్లయ్య (75) మూడు రోజుల క్రితం చనిపోయిన విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కంట తిరుపతి రెడ్డి వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు బోడపట్ల శ్రీనివాస్, చిమ్మన మైనరాజు, గ్రామ ఉప సర్పంచ్ రాజశేఖర్, నరేందర్ నాయక్, దుర్గల లింగం, ప్రశాంత్, జైపాల్ నాయక్, బాల మల్లేశం, బోడ పట్ల రామచంద్రం, సుదం మల్లేశం, నక్క స్వామి, కోకట్ల పరశరాములు, నక్క రవీందర్, రమేష్, దేవుని మహేష్, సుంచు అశోక్, గంగమ్మ, ఆంజనేయులు, మరియు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**ప్రజాపక్షం/పాపన్నపేట:** మనస్తాపంతో ఉరి వేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని నార్సింగి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం గ్రామానికి చెందిన ఫిరంగి సత్యనారాయణ (50) కల్లు వ్యాపారం చేస్తూ జీవితం సాగిస్తున్నాడు. కాగా వారం రోజుల క్రితం ఆయన పెద్ద కూతురు ఎంగేజ్ మెంట్ జరిగింది. దీంతో త్వరలో పెళ్లి ఉండడంతో పెళ్లికి డబ్బులు లేక అప్పు కోసం ప్రయత్నం చేస్తున్నాడు. అప్పు ఎక్కడా దొరక్కపోవడంతో మనస్తాపం చెందిన అతను శనివారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు చుట్టు పక్కల వెతకగా ఆదివారం ఉదయం గ్రామ రోడ్డు పక్కన పాడుబడిన రైస్ మిల్లులో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకొని కనిపించాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించి మృతుడి భార్య స్వర్ణలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## స్పెల్లింగ్ బి పోటీలో జాతీయ స్థాయికి ఎంపిక



**ప్రజాపక్షం/పాపన్నపేట :** స్పెల్లింగ్ బి రాష్ట్రస్థాయి పోటీ పరీక్షలో విజయం సాధించి ముగ్గురు విద్యార్థులు జాతీయస్థాయికి ఎంపికైనట్లు శ్రీవిద్య పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా వెల్లడించారు. ఆదివారం హైదరాబాద్ లోని రామంతాపూర్‌లో టీఎస్ గ్రామర్ హైస్కూల్లో విశ్వం ఎడ్యుకేట్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి స్పెల్లింగ్ బి పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలలో మెదక్ జిల్లా పాపన్నపేట నుండి శ్రీవిద్య పాఠశాల విద్యార్థులు నలుగురు పాల్గొన్నారు. వీరిలో ఫస్ట్ కేటగిరీలో పి.మనోహర్ ప్రథమ బహుమతి, శ్రేష్టాక్షర ద్వితీయ బహుమతి, అక్షిత్ కేటగిరి టు లో ద్వితీయ బహుమతి సాధించి, జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. సైఫాదిన్ రేసింగ్ స్టార్‌గా విజయం సాధించారు. వీరి ఎంపికకు కృషిచేసిన ఉపాధ్యాయులు దుర్గ, విలాస్, జ్యోతిరాజ్ ప్రధాన్, షీలా, అనురాధ, అపూర్వలను పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా, కరస్పాండెంట్ నిఠలాక్ష్యప్ప, సుమన్ లు అభినందించారు.

## అఖండ హరినామ సప్తహా

**ప్రజాపక్షం/రేగోడ్ :** మండల కేంద్రంలోని మర్పల్లి గ్రామ హనుమాన్ ఆలయంలో అఖండ హరినామ సప్తహా ప్రారంభిస్తున్నట్లు అలయ కమిటీ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో శాంతాపూర్ శ్రీను మహారాజు ప్రవచనాలు చేశారు. హిందువులు సాంప్రదాయాలు పాటించాలని స్త్రీలు గాజులు ధరించి బొట్టు పెట్టుకోవాలని అన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ఏడు రోజుల వరకు కొనసాగుతుందని ప్రతి హిందువు పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.